క్లుప్తంగా

మహిళల ఆరోగ్యం కోసం కృషి



నిజామాబాద్‌నాగారం: మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని మేయర్ నీతూకిరణ్ పేర్కొన్నారు. నగరంలోని సీతారాంకాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ప్రతి మంగళవారం ప్రత్యేక వైద్య సేవలు, పరీక్షలను నిర్వహిస్తారన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన్న, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

తారిఖ్ అన్సారీకి అభినందన



నిజామాబాద్ నాగారం: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని బుధవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా అభినందించారు. ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. పట్టణంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 80వ రోజు కొనసాగాయి. దీక్షలో న్యాయవాదులు గంగారెడ్డి, అర్జున్ రాందర్, అడ్లూరి శ్రీనివాస్, చంద్రకాంత్ కూర్చున్నారు.

స్థలాల పరిశీలన



మాక్లూర్: మండలంలోని ఒడ్డెట్‌పల్లి గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయుటకు స్థలాన్ని గుర్తించగా.. బుధవారం సంబంధిత స్థలాన్ని సర్పంచ్ రామడోళ్ల సుధ రాజేశ్వర్, సర్వేయర్‌తో సర్వే చేయించారు. త్వరలో గ్రామంలోని నిరుపేదలకు స్థలాలు పంపిణీ చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న, ఒడ్డెటమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రవి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రామడోళ్ల ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ అరుణ్, తిరుమల్ శేఖర్‌రావు ఉన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ



మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగిజావాను అల్పాహారంగా పంపిణీ చేశారు. వచ్చే 5 సంవత్సరాలపాటు ప్రతి వేసవిలో వారానికి ఒకసారి విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కృషి చేస్తామని జిల్లా కో ఆర్డినేటర్ నర్సింహారెడ్డి అన్నారు. సర్పంచ్ ఎనుగంటి శంకర్‌గౌడ్, ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు



బోధన్: రాష్ట్రంలో మహిళల ప్రాణాలకు రక్షణ కరువైందని, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నా, రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ సత్యవతి ఆరోపించారు. స్త్రీలపై కొనసాగుతున్న హత్యాచారాలకు నిరసనగా బుధవారం పార్టీ శ్రేణులు పట్టణంలో నల్ల రిబ్బన్‌లు, ప్లకార్డులతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. పార్టీ పట్టణ, మండల ప్రతినిధులు యూనుస్, జగన్‌గౌడ్, నాయకుఉల స్వప్న, సైదమ్మ, గంగామణి, సాహెరా, గౌసియా బేగం, ఖమర్, హైదర్, శ్రీనివాస్, ప్రభాకర్, పోచయ్య, అశోక్‌లు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట





ధర్మారం(బి)లో మహిళా వార్డు మెంబర్లు, జీపీ సిబ్బందిని సత్కరిస్తున్న సర్పంచ్ మమత.. జీజీహెచ్‌లో..



సిర్నాపల్లిలో కేక్ కట్ చేస్తున్న మహిళలు



బోర్గాం(పి)లో రాయితీ రుణాల నిధుల చెక్కులను పంపిణీ చేస్తున్న బాజిరెడ్డి

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరశివారులోని బోర్గాం(పి)లో గల మోటాటిరెడ్డి కల్యాణమండపంలో మహిళా సంఘాలకు రుణాల వడ్డీ రాయితీ నిధుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మహిళా సంఘాల సభ్యులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. వడ్డీ రాయితీ నిధుల విడుదల పత్రాలను సంఘాల ప్రతినిధులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను జెడ్పీటీసీలు, ఎంపీపీలు, డ్వాక్రా మహిళలు సన్మానించారు. అలాగే పలు మండలాల్లో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో శ్రామిక మహిళా దినోత్సవ సభలు నిర్వహించారు.ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో సర్పంచ్ విజయ్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డిచ్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో మహిళా వార్డు సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, రేషన్ డీలర్లు, వీఆర్‌ఏలు, పంచాయతీ సిబ్బందిని సర్పంచులు, పాలకవర్గ సభ్యులు సన్మానించారు. నగరంలోని వైష్ణవి రెసిడెన్సీలో వివిధ రంగాలలో ప్రావీణ్యం గల మహిళలను సన్మానించారు. అనంతరం ఆటపాటలు నిర్వహించారు. సీతారాంనగర్‌కాలనీలో తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో పలువురు మహిళలకు సన్మానించారు. ప్రముఖ రచయిత్రి డా.శారదహన్మాండ్లు, సంఘ సేవకురాలు గుజ్జ రాజేశ్వరి, సమతలను విశిష్ట పురస్కారాలతో సన్మానించారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ ఆదేశాల మేరకు వినాయక్‌నగర్‌లోని పద్మశాలి సంఘం కార్యాలయంలో మేయర్ నీతూకిరణ్, సామాజిక సేవ కార్యకర్త గుజ్జ రాజేశ్వరి, జిల్లా మహిళా పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ పుష్ప, సివిల్ సర్జన్ కవిత, ఉత్తమ గృహిణిగా మాలెపు కమల, ఉమెన్ చైర్‌పర్సన్ వీణ, రాణిలను సన్మానించారు. నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మహిళా జర్నలిస్టులైన ఖైస సంగీత, పులగం లావణ్య, అనిత, శ్రీవాణిలను మేయర్ నీతూకిరణ్ సన్మానించారు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌ను ఆస్పత్రి సిబ్బంది సన్మానించారు. అలాగే రాధాకృష్ణ విద్యాలయం రిటైర్డ్ ఉపాధ్యాయురాలు సమతను విశ్వశాంతి పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులు సన్మానించారు.



తెలుగువెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో..



నగరంలోని వైష్ణవి రెసిడెన్సీలో..



బీజేపీజిల్లా కార్యాలయంలో..



ధర్పల్లిలో మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ నాయకురాలు వనిత..



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న సరిత



నగరంలోని రాధాకృష్ణ విద్యాలయంలో..



నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో..



హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో..



బర్ధిపూర్ గ్రామంలో..



నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో..



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీవోడబ్ల్యూ ప్రతినిధులు



నగరంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలో..

రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేయాలి





మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి.. మంచిప్ప ప్రాజెక్ట్ పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో ఈ నెల 14న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో బుధవారం రూరల్ నియోజకవర్గంలోని పార్టీ ముఖ్యనాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చే విధంగా నాయకులు కృషి చేయాలన్నారు. రేవంత్‌రెడ్డి ముందుగా మంచిప్ప ప్రాజెక్టు ముంపు బాధితులను కలిసిన అనంతరం మోపాల్ మండలం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. బుధవారం రాత్రి డిచ్‌పల్లిలో నిర్వహించే సభలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. నాయకులు ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, అమృతాపూర్ గంగాధర్, రవి, నర్సయ్య, గంగారెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

రూట్ మ్యాప్ పరిశీలన

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మంచిప్పలో ఈనెల 14న జరిగే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్ర రూట్‌మ్యాప్‌ను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. పార్టీ నాయకులు శేఖర్ గౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరి, సాయిరెడ్డి, శ్రీను నాయక్, సుభాష్, అనిల్‌రెడ్డి, తిరుపతి, రవి, నాయకులు ఉన్నారు.

చిన్నారులకు అండగా ఉంటా

ధర్పల్లి: రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు ఆడపిల్లలకు అండగా ఉంటానని టీఎస్‌ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ధర్పల్లికి చెందిన రాములు, ఆయన భార్య సత్యవ్వ నెల రోజుల క్రితం ఇందల్వాయి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారితో పాటు ప్రయాణిస్తున్న కూతురు అన్నపూర్ణకు గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. దీంతో బుధవారం నిజామాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వపరంగా చిన్నారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి ఉన్నారు.



ఆడపిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన





మెండోరాలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు.. ఆంధ్రనగర్‌లో..

భీమ్‌గల్: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సన్న రూ.కోటి 25లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని ఇంద్రానగర్, జోజీపేట్ గ్రామాలలో సర్పంచు నాయుడు రామారావు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వర్ని: మండలంలోని శ్రీనగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ మేక శ్రీలక్ష్మి వీర్రాజు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: మోస్రాలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ పిట్ల ఉమాశ్రీరాములుతో కలిసి ప్రారంభించారు. ఎంపీడీవో భారతి, రైతు బంధు మండల అధ్యక్షుడు శ్రీరాములు, ఫెరోజ్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలో పలుచోట్ల గురువారం ఉదయం 7.30గంటల నుంచి ఉదయం 10.00గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. డీ–2 పరిధిలో ప్రగతి నగర్, సోనీ ఫంక్షన్ హాల్, ఆర్టీసీ కాలనీ, పోలీస్‌లైన్, జెబి టవర్స్, డీ–3 పరిధిలో నాందేవ్‌వాడ, ప్రభాస్ టాకీస్ ఏరియా, మహాలక్ష్మీ నగర్, అంబేద్కర్ కాలనీ, హరిచరణ్ కాలేజ్, డీ–9 పరిధిలో సుభాష్‌నగర్ ప్రాంతం, డీ–5 పరిధిలో ముబారక్‌నగర్, పెద్దమ్మ టెంపుల్, లక్ష్మీ ప్రియనగర్, ఆర్మూర్‌రోడ్డు, భూలక్ష్మీమతా, ఆర్టీసీ కాలనీల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు రుణాల కోసం ఇంటర్వ్యూలు

సుభాష్‌నగర్: మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఉదయం 10 గంటలకు నగరంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లింగం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు.

ఢిల్లీకి తరలిన జాగృతి బృందం



నిజామాబాద్‌నాగారం: ఢిల్లీలో ఈనెల 10న భారత జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు జిల్లా ప్రతినిధులు బుధవారం తరలివెళ్లారు. పార్లమెంటు సమావేశాల్లో మహిళా బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ధర్నాకు పిలుపునిచ్చారు. దీంతో జిల్లా నాయకులు రైలులో ఢిల్లీకి తరలివెళ్లారు.

బీజేపీ విధానాలను ప్రశ్నించినందుకే నోటీసులు



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి

మోపాల్(నిజామాబాద్ రూరల్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న తప్పుడు విధానాలను వ్యతిరేకిస్తున్నందునే ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు ఇచ్చిందని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు నోటీసులు ఇవ్వడంపై బుధవారం ఆయన తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే మరోసారి లిక్కర్ స్కామ్‌ను తెరపైకి తెచ్చారన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తోందని, దేశంలోని ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ కుటీల రాజకీయాలను గమనిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత వెంట యావత్ తెలంగాణ, దేశ ప్రజలు అండగా ఉన్నారన్నారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, నాయకులు బాజిరెడ్డి జగన్, నల్ల సారిక, రమేష్, హన్మంత్‌రెడ్డి, కోర్వ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి



బోధన్: రాజ్యాంగం కల్పించినబడిన హక్కులను కాపాడుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా బోధన్ సబ్ డివిజన్ కార్యదర్శి మల్లేష్ అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్‌లో 'ఫాసిజం- ప్రమాదంలో భారతదేశం' అంశం పై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు పడాల శంకర్, కుమార్, ఇర్షాద్, ఎజాజ్, భూషణ్,రాము, గంగాధర్, శ్రీను, రాజులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,800	వెండి (కిలో)	68,150
22 క్యారెట్స్	52,335	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	10	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	12	25
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	50	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– బలగం,1.30,7.30
సార్– 4.30,10.20
స్క్రీన్–2– తు జూతి మెయిన్ మక్కర్ మై–(హిందీ)–11.40, 3.10,6.40,10.10
స్క్రీన్–3– ఆర్గానిక్ మామ –హైబ్రిడ్ అల్లుడు – ,10.32,4.20,7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– సార్ – 12.10
యాంటి–మేన్ అండ్ ది వాస్ప్(ఇంగ్లీష్)3డీ –3.10
స్క్రీన్–2 – సార్ – 12.10
యాంటి–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్)3డీ –3.10
తు జూతిమే మక్కర్–హిందీ–6.00,9.30
స్క్రీన్–3– సెల్ఫీ–హిందీ–1.05
పఠాన్–హిందీ–4.15,10.30
వినరో భాగ్యము విష్ణు కథ– 7.30
స్క్రీన్–4– తు జూతి మెయిన్ మక్కర్ మై–(హిందీ) ,12.50 సార్–7.10
బలగం–తెలుగు–4.20,10.10

దేవి — సార్
నటరాజ్ — ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
లలితామహల్ — వాల్తేరు వీరయ్య
శ్రీదేవి — మిస్టర్ కింగ్స్
విజయ్ — బలగం